بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 24.05.2024 (Telugu)**

# ఇస్లామీ స్వచ్ఛమైన ఖిలాఫత్ శుభములు మరియు విశ్వాసభరిత సంఘటనల ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 24.05.2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

మనపై ఉన్న అల్లాహ్ తఆలా ఉపకారమేమనగా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంను విశ్వసించే అనుగ్రహం అతడు మనకు కల్పించెను. వారి ద్వారనే అల్లాహ్ తఆలా ఇస్లాం పునర్వైభవం గురించి వాగ్దానం చేసెను. అల్లాహ్ తఆలా వాగ్దానాల మేరకు, మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల మేరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వంలో ఇస్లాం పునరుద్ధీకరణ కొరకు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం అల్లాహ్ తఆలా తరపున పంపబడ్డారు. అనంతరం అల్లాహ్ తఆలా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వాగ్దానాల ప్రకారమే వారు (అ) సిద్ధం చేసిన జమాఅత్‌లో ఖిలాఫత్ (ఉత్తరాధికార) వ్యవస్థ ప్రారంభమైనది. కావున అల్లాహ్ తఆలా వాగ్దానం, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీలు పూర్తి అగుతున్నట్లు దీని ద్వారా తెలుస్తుంది. అందుకే మనం ప్రతి సంవత్సరం జమాఅత్ ఉన్న చోట మే 27వ తేదీన ఖిలాఫత్ దినోత్సవం జరుపుకుంటాము.

మే 26వ తేదీన హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పరమపదించారు. మే 27వ తేదీన అల్లాహ్ తఆలా వాగ్దానాల మేరకు హజ్రత్ మౌలానా హకీమ్ నూరుద్దీన్ రజియల్లాహు తఆలా అన్హు ను మొదటి ఖలీఫా (ఉత్తరాధికారి)గా ఎన్నుకొని వారి (రజి) హస్తమున హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పనిని కొనసాగించుటకు జమాఅత్ సభ్యులు ప్రతిజ్ఞ చేసిరి. వారి (రజి) మరణం పిదప జమాఅత్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (ద్వితీయ ఖలీఫా) (రజి) గారి చేతిలో ఏకమైనది. అనంతరం మూడవ ఖిలాఫత్, నాలుగవ ఖిలాఫత్ కాలం

మొదలైనది. ప్రతి కాలంలో జమాఅత్‌ను నామ రూపాల్లేకుండా చేయడానికి శత్రువులు ప్రయత్నించారు. కాని వారికి విఫలం మాత్రమే ఎదురైనది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబె (నాలుగవ ఉత్తరాధికారి) (రహ్మ) మృతి చెందిన తర్వాత అల్లాహ్ తఆలా తన వాగ్దానంను పూర్తి వేభవంను చూపించెను. తద్వారా ఐదవ ఖిలాఫత్ ఎన్నుకోబడెను. నాలో అనేక లోపాలున్నను అల్లాహ్ తఆలా అంతులేని సహాయ, సహాకారాలు అందించెను. ఫలితంగా జమాఅత్ ప్రగతి సాధిస్తు ముందడుగు వేసెను. దజన్లకొద్ది దేశాలలో అహ్మదియ్యత్ స్థాపించబడెను, అహ్మదియ్యా జమాఅత్ వ్యవస్థ అధికారికంగా ప్రారంభమయ్యెను. వందలాది నగరాలు, పట్టణాలలో అల్లాహ్ తఆలా స్వయంగా ప్రజలకు మార్గదర్శనం చేసి ఖిలాఫత్ సహాయ, సహాకారాల దృశ్యాలను చూపించి ప్రజల హృదయాలలో ఖిలాఫత్ పట్ల అభిమానం కలిగించి వినమ్రులతో కూడిన జమాఅత్‌ల స్థాపనకు తగిన ఏర్పాట్లు చేసెను. ఇటువంటి దృశ్యాలు ఇప్పటికి చూపిస్తున్నాడు.

అల్లాహ్ తఆలా తన వాగ్దానాలను విస్మరించడు, పూర్తి కాకుండా వదలడు, అందరికంటే ఎక్కువ ప్రియుడైన తన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీలను పూర్తి చేయకుండా వదిలి పెట్టడు. ప్రవక్తుత్వ విధానంలో ఏర్పడే ఖిలాఫత్ గురించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి పూర్తి అగుతున్నట్లు చూస్తున్నందుకు మనమెంతో అదృష్టవంతులం. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దాసుని జమాఅత్‌తో నిజంగానే ముడిపడి ఉన్నవారు అల్లాహ్ తఆలా అనుగ్రహాలకు వారసులగుతారు. ఇన్‌షాఅల్లాహ్. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం నా తర్వాత కూడ నా ఉత్తరాధికారులు కొనసాగుతారని హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కూడ తెలిపినారు. నేను ఖాతముల్ ఖులఫాను నా తర్వాత అల్లాహ్ తఆలా ఎవరికి ఖిలాఫత్ ఇచ్చినా అతడు నా అనుసరణలోనే వచ్చును. ప్రపంచపరంగా ఎవరు ఎంత ప్రయత్నించినా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంను విడిచి ఎన్నడు ఖిలాఫత్ స్థాపించలేరు.

సారాంశమేమనగా వారి (అ) మరణ సమయం సమీపించినప్పుడు ఖిలాఫత్ కొనసాగునని తెలుపుతు ఇట్లు సమాచారమందించిరి. అల్లాహ్ తఆలా రెండు రకాల శక్తిని చూపిస్తాడు. ఒకటి ప్రవక్తల చేతితోనే తన శక్తి హస్తంను ప్రదర్శిస్తాడు. రెండవది ప్రవక్త మృతి చెందిన తర్వాత ఇబ్బందులు ఎదురగుతున్నప్పుడు శత్రువులు చాలా ప్రయత్నాలు చేస్తారు. పరిస్థితి దిగజారిందని, ఇక ఈ జమాఅత్ అంతమగుతుందని నమ్ముతారు. స్వయంగా ఆ జమాఅత్ సభ్యులు కూడ అనుమానంలో పడుతారు. వారి ధైర్యం తగ్గుతుంది. అనేక దురదృష్టవంతులు

ధర్మభ్రష్టులైతారు. అప్పుడు అల్లాహ్ తఆలా తన రెండవ శక్తిని ఎంతో అద్భుతంగా ప్రదర్శించి పడిపోతున్న తన జమాఅత్‌ను రక్షిస్తాడు. కావున చివరి వరకు సహనం పాటించిన వారికి అల్లాహ్ తఆలా మహిమలను చూపిస్తాడు. ఇట్లనిరి. కనుక ఓ నా ప్రియులారా! ఆది నుండి అల్లాహ్ పద్ధతి ఇదే. విరోధుల రెండు అసత్యానందములను నశింపజేయుటకు అల్లాహ్ రెండు శక్తులను ప్రదర్శిస్తాడు. కావున అల్లాహ్ ఇప్పుడు తన ప్రాచీన పద్ధతిని విడిచి పెట్టుట అసాధ్యము. అందువలన నేను మీ ముందు ప్రస్తావించిన విషయము గూర్చి మీరు దుఃఖించకండి. మీ హృదయాలు కలత చెందరాదు. ఎందుకనగా మీరు రెండవ శక్తిని చూడటము కూడా అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది, అది ప్రళయ దినము వరకు ఉంటుంది. అయితే నేను వెళ్ళనంతవరకు ఆ రెండవ శక్తి వెలువడదు.

ఈ విషయంతో నేను మరొక అంశంను తెలుపుతుంటాను. అదేమనగా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం వయసు విషయంలో చర్చించుకుంటున్నవారికి ఇందులో సమాధానం గలదు. నా వయసులో ఇంకా ఇన్ని సంవత్సరాలు మిగిలినవని వారు లెక్క చేసి చెప్పలేదు. కావున వయసు విషయంలో చర్చకు ఇక్కడ ఎలాంటి ప్రాధాన్యత లేదు. లక్ష్యమును నెరవేర్చుటకు ప్రాధన్యత గలదు. వారు (అ) ఇట్లనిరి. నేను వెళ్లిపోయిన తర్వాత దేవుడు ఆ ద్వితీయ శక్తిని మీ కొరకు పంపును. అది శాశ్వతంగా మీకు తోడుగా ఉండును. బరాహీనె అహ్మదియ్య పుస్తకములో ఇలాగే వాగ్దానముగలదు. ఆ వాగ్దానము నా గురించి కాదు అది మీ గురించే దేవుడు ఇట్లు తెలిపెను నీ అనుయాయుల ఈ జమాఅత్‌కు ప్రళయ దినము వరకు ఇతరులపై విజయము అందింతును. కావున నేను వెళ్ళిపోక తప్పదు. ఆ తరువాతనే శాశ్వతమైన వాగ్దానపు దినము వచ్చును. మన దేవుడు నిజమైన వాగ్దానాలు చేయువాడు, విశ్వాసపాత్రుడు, సత్యవంతుడు. అతను చేసిన వాగ్దానము ప్రకారము అన్నింటిని మీకు చూపును. వాస్తవానికి ఈ రోజులు ప్రపంచ చివరి రోజులు, అనేక విపత్తులు సంభవించు సమయము ఇది. కాని దేవుడు నాకు తెలిపిన విషయములన్నియు కార్యరూపము దాల్చే వరకు ఈ ప్రపంచము తప్పక మనుగడ సాగించును.

అల్లాహ్ తఆలా వాగ్దానము మేరకు వారి (అ) మరణము తరువాత ప్రతి ఉత్తరాధికారి కాలములో జమాఅత్ అభివృద్ధి చెందుతూ పోతున్నది. సుదూర దేశాలలోని ప్రజలు ఇప్పటి వరకు ఉత్తరాధికారి ముఖము చూడని వారికి కూడ దేవుడు స్వయంగా మార్గదర్శనము

చేస్తున్నాడు, ఉత్తరాధికారి పతాకము నీడన చేరుటకు సదా అనుగ్రహిస్తున్నాడు. కొందరి సంఘటనలను కూడా ప్రవేశపెట్టుతాను. వాటి ద్వార అహ్మదియ్య ఖిలాఫత్‌కు గల దైవ సహాయ వాగ్దానాలు పూర్తి అగుతున్న దృశ్యమును మనము చూస్తున్నాము.

బుర్కినఫాసులోని ఒక జమాఅత్‌లో మొదటిసారి ఎం.టి.ఏ చూపించబడెను. ప్రజలు మొదటిసారి వర్తమాన ఉత్తరాధికారిని దర్శించినప్పుడు వారి కండ్లు తడిచెను, ఆనందము వారి ముఖముల నుండి స్పష్టమగుతుండెను. ఒక వ్యక్తి ఇట్లు అభిప్రాయపడెను. ఎం.టి.ఏ ద్వారా వర్తమాన ఉత్తరాధికారిని చూసినప్పుడు మాకు చాలా సంతృప్తి మరియు మనశ్శాంతి కలుగుతుంది.

హుజూరె అన్వర్ మరికొన్ని దేశాలు అనగా జర్మని, గ్యాంబియా, క్యామరూన్, పోంగో కన్సాషా, సెనిగాల్, బెల్జియమ్, గనిబసావు, కిర్గిజిస్తాన్, నైజేరియా మరియు మాలిలోని సభ్యుల సంఘటనలను వినిపించిరి. వాటి ద్వారా అహ్మదియ్య ఉత్తారాధికారికి అల్లాహ్ తఆలా సహాయ సహాకారాలు అందిస్తూ సభ్యుల విశ్వాసమును ధృడ పరుస్తున్నాడని తెలుస్తుంది.

అల్లాహ్ తఆలా తన అనుగ్రహముతో ఈ బాధ్యతను నిర్వర్తించుటకు నన్ను అనుగ్రహించుగాకా! ప్రతి అహ్మది కూడా సంపూర్ణ విశ్వాసము, వినయముతో అహ్మదియ్య ఖిలాఫత్‌ను అనుసరించుగాకా! అహ్మదియ్య ఖిలాఫత్ ద్వారా ఏకేశ్వరుడైన దేవుని ప్రభుత్వము ప్రపంచములో స్థాపించబడుగాకా! దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకము ప్రపంచమంతటా ఎగురుతున్న దృశ్యమును ప్రపంచము తిలకించు గాకా! ఆమీన్!

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ గౌ॥ చౌధరి నస్రుల్లాహ్ ఖాన్ గారి, కుమర్ ఇద్రీస్ గారి మరణ వార్త తెలిపి వారి సద్గుణాలను ప్రస్తావించి వారి పరోక్ష అంతక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ـ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ـ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ـ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ـ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ـ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ـ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ـ

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*